సంపుటం 11 సంచిక 287

స్థాపితము-1925 రిజిస్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 16-9-1958 మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

100918

గాంధీ శాంతి ఆధార నిధి ఏర్పాటు

బెంగుళూరు, సెప్టెం 15: గాంధీ స్మారకనిధి కార్యదర్శి శ్రీ జి. రామచంద్రన్ యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ఫోర్డ్ ఫౌండేషన్ వెల్లర్ ఫౌండేషన్లవలె ప్రపంచ శాంతి నిమిత్తం కార్యక్రమాల నిమిత్తం గాంధీజీ ప్రతిపాదించిన సత్యాగ్రహ విధానాన్ని ఒక శాస్త్రంగా, ఒక కళగా అభ్యసించడానికి అంతర్జాతీయ స్థాయిలో గాంధీ శాంతి ఆధార నిధి (గాంధీ పీస్ ఫౌండేషన్) ఒక కోటి రూపాయలతో ఏర్పాటుచేయ దలుస్తున్నట్లు వెల్లడించారు దీని కేంద్రం ఢిల్లీవద్ద శాఖలు బెంగుళూరు బొంబాయి, కలకత్తాల్లో ఉంటాయట దీనికి సంబంధించిన సారథ్య సంఘాలలో డా॥ రాధాకృష్ణన్, నెహ్రూ, దివాకర్, కృపలానీదంపతులు, థేబర్ ఉన్నారు.

దేశంలో మిషనరీల సంఖ్య 4844

న్యూఢిల్లీ, సెప్టెం 15: ఈ యేడాది ప్రారంభంలో నమోదైన విదేశీ మిషనరీల సంఖ్య 1957 లోని 5321 మందినుండి 4944 మందికి తగ్గింది. ఎక్కువ సంఖ్యలో మిషనరీలు మద్రాసు రాష్ట్రంలో ఉన్నారు మతం మార్చిడి ఎంతగా జరిగిందో వివరాలు తెలియలేదని లోకసభలో నేడు హోంశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ చెల్లడించారు. ఈ యేడాది నమోదైన మిషనరీల్లో 1821 మంది అమెరికన్లు, 426 గురు బెల్జియన్లు 147 దచ్చివారు, 741గురు ఫ్రెంచివారు, 825 మంది జర్మన్లు, 649 ఇటాలియన్లు, 89 మంది నార్వీజియన్లు, 308 మంది స్పెయిన్ వారు, 184 గురు స్వీడన్ దేశస్థులు, 141 మంది స్విస్ జాతీయులు ఉన్నారట.

మనకు ఎలిఫెంటా దీవి ఎంతో, చైనాకు క్వీమోయ్ మట్సూ లు అంతే

మురార్జీ ప్రసంగంపై వాయిదా తీర్మానం

లోకసభలో స్పీకర్ చే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 15

వాషింగ్టన్‌లో భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న యిచ్చిన రేడియో ఇంటర్వ్యూలో క్విమోయ్, మట్సు దీవులపై చెప్పిన విషయాలు భారతదేశ విదేశాంగ విధానానికివిరుద్ధంగా ఉన్నందున ఆ విషయమై చర్చ జరపాలని కోరుతూ శ్రీ హీరేన్ ముఖర్జీ (కమ్యూ) ప్రతిపాదించగోరిన వాయిదా తీర్మానానికి నేడు లోకసభలో స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అనుమతి నిరాకరించారు.

ప్రధాని నెహ్రూ భారతదేశ విదేశాంగ విధానాన్ని పునరుద్ఘాటిస్తూ ఇండియా చైనా ప్రభుత్వాన్నే గుర్తిస్తుందిగాని ఫార్మోజా అధికారుల్ని గుర్తించదన్నారు, ఫార్మోజా, మట్సు, క్విమోయ్ దీవులు చైనాలో విలీనం కావాలని భారతదేశం భావిస్తున్నదన్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ ఇంటర్వ్యూకు శ్రీ ముఖర్జీ వ్యాఖ్య సరిగాలేదని ఈ వాయిదా తీర్మానానికిఅంగీకరించ జాలనని స్పీకర్ అన్నారు. అయితే ఆర్థిక మంత్రి ఇండియాకు తిరిగివచ్చే వరకూ ఓపికపట్టాలని ఆయన సభ్యులను కోరారు.

ఒక మంత్రి ఉక్కున గురించిమాట్లాడడానికి విదేశాలకు వెడితే దానిని గురించే మాట్లాడటం మంచిది. మరేదీ ఎత్తుకోకూడదు. అని స్పీకర్ అన్నారు.

శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ శ్రీ మురార్జీ దేశాయ్ నెహ్రూ తరువాత ప్రధాని కాబోయేవ్యక్తి అని అందరికీ కనబడడానికిగాను మనఅంతర్జాతీయ విధానానికి వ్యతిరేకంగా మాట్లాడారన్నారు.

శ్రీ మురార్జీ దేశాయ్ ఫార్మోజా సమస్య శాంతియుతంగా పరిష్కరించబడాలని మాత్రమే చెప్పారనినెహ్రూ వివరించారు.

ప్రధాని చెప్పిన దానినిబట్టి ఈ విరామ తీర్మానాన్ని అంగీకరించవలసిన అవసరంలేదని స్పీకర్ అన్నారు.

రాజ్యసభలో

రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్త ఈ అంశాన్ని లేవదీయగా ప్రధాని నెహ్రూ అదే విధమైన ప్రకటన చేశారు.

కామన్వెల్తు ఆర్థిక సమావేశం

అభివృద్ధిచెందని దేశాల ఆర్థికాభివృద్ధిపట్ల శ్రద్ధ

మాంట్రియల్, సెప్టెం 15

నేడిక్కడ ప్రారంభమైన కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన భారత ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అభివృద్ధి చెందని దేశాల ఆర్థికాభ్యున్నతి విషయమై ఈ సమావేశం శ్రద్ధవహిస్తుందన్నారు.

కొత్తదేశాలు-ముఖ్యంగా అభివృద్ధి చెందని దేశాలు-చేర్చబడటంతో మొత్తం కామన్వెల్తుకు కొత్త సమస్యలు ఎదురైనవని ఆయనన్నారు.

ఒకరికొకరు సహాయకారిగా ఉండేట్లు సభ్యులంతా కృషిచేయగలరనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

REAL DRY-CLEANING in PETROL
YOU ARE
Welcome to inspect
OUR WORKSHOP at KINGSWAY
fashions
ELECTRIC DRY-CLEANERS
KINGSWAY. PARKLANE. RESIDENCY.
NAMPALLY. NAYAPUL. KACHIGUDA

నగరంలో ప్రధానబస్సు రూట్లకు చార్మినార్ టెర్మినస్‌గా ఉండాలి

7 నంబరు రూట్లను అంతవరకూ పొడిగించాలని అభ్యర్థన

హైద్రాబాదు, సెప్టెంబర్ 15

నగరంలో నంబరు 7 బస్సు రూటును నికింద్రాబాద్ స్టేషన్‌నుండి అఫ్జల్‌గంజ్ వరకే పరిమితం చేయకుండా చార్మినార్ వరకు పొడిగించాలని కోరుతూ పలువురు ఆర్. టి. సి. జనరల్ మేనేజరును అభ్యర్థిస్తున్నారు.

ఈరూటుమీదనే దాదాపు14వరకు కార్యాలయాలు, పాఠశాలలున్నాయి నగరంలో ఉదయం, సాయంత్రం వేళలందు బస్సుల్లో రద్దీ అధికంగా ఉంటున్నది. కాగా ఈ సమయాల్లో ఒక రూటు బస్సునుండి మరో రూటు బస్సుకు మారడం కాలయాపనకే గాక కష్టతరంగా కూడ ఉంటున్నది. కాబట్టి నం. 7 రూటునుకూడా చార్మినార్ వరకు పొడిగించాలని పలువురు కోరుతున్నారు.

ఇదే అభ్యర్థన 7 బి, 7 సి రూట్లలో ప్రయాణం చేసేవారినుండి కూడా వస్తున్నట్లు తెలుస్తున్నది

.....

వర్కింగు జర్నలిస్టుల కోర్కెలు న్యాయమైనవి

ఐ ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. రామానుజం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 15

ఐ-ఎన్-టి-యు-సి- అధ్యక్షుడు శ్రీ జి- రామానుజం నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూవర్కింగు జర్నలిస్టులలోగల అసంతృప్తి సమంజసమైనదేనన్నారు-

వేతనాల కమిటీని నియమిస్తూ ప్రభుత్వం గైకొన్న ప్రస్తుత చర్య సత్వరం మంచిఫలితాల నివ్వగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు- గతంలోమాత్రం వర్కింగుజర్నలిస్టులు జాప్యంచేయాలనే యజమానుల మోసానికి గురయ్యేవారు-

వర్కింగు జర్నలిస్టుల కోర్కెలు న్యాయమయినవని గనుక ఐ-ఎన్-టి-యు-సి- ఈ అభిప్రాయాల్ని వెలిబుచ్చుతున్నదని ఆయనన్నారు- వర్కింగుజర్నలిస్టుల సంఘం ఐ-ఎన్-టి-యు-సి-కి అనుబంధించకపోయినా ఐ-ఎన్-టి-యు-సి-వారిప్రయోజనాల రక్షణపట్ల శ్రద్ధసహిస్తున్నదని ఆయనన్నారు (యు-సి-ఐ-)

గమనిక

నేడు వినాయక చతుర్థి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు కాగా రేపటి పత్రిక వెల్వడదు.

మేనేజర్
గోలకొండపత్రిక

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు కార్మికుల నిరశన దీక్ష

తమ వాంఛితాల సాధనకై ప్రారంభం

మాచ్‌ఖండ్, సెప్టెం 15

మాచ్‌ఖండ్, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు చెందిన 8 మంది వర్కర్లు మాచ్‌ఖండ్ అనకవెల్లి, జాల్‌పుట్, లోని ఈప్రాజెక్టు కార్యాలయాల ముందు నిరశనదీక్షను ప్రారంభించారు- ఈ ప్రాజెక్టు పనివారలు గత నెల 28నుండి సమ్మెచేస్తున్నారు నిన్న జరిగిన కార్మికుల బహిరంగ సభలో నేటిదినయం నుండి నిరశనదీక్షను తమ వాంఛితాల సాధనకు ప్రారంభించ నిర్ణయించుకొన్నారు తమకూప్రాజెక్టు నిర్వహణ అధికారులకుమధ్యఉత్పన్నమయిన వివాదంలో జోక్యంకల్పించుకొనవలసినదిగా ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాల అభ్యర్థించారు-

ప్రధాని నెహ్రూ వెల్లడి

దూరప్రాచ్యంపై అమెరికా . చైనా సమాలోచనలు 75వసారి ప్రారంభం

వాషింగ్టన్, సెప్టెం 15

దూరప్రాచ్య సమస్యను గురించి రాయబారుల స్థాయిలో తిరిగి చర్చలు యీ వేళ అమెరికా రాయబారి జాకబ్ బీం, చైనా రాయిబారి వాంగ్‌పింగ్ నాన్‌ల మధ్య ప్రారంభమై మూడు గంటలసేపు సాగి మరునాటికి వాయిదాపడ్డాయి. ఉభయులూ కూడా నేటి చర్చల అనంతరం ఏమీ వ్యాఖ్యానించ నిరాకరించారు.

దూరప్రాచ్యాన్ని గూర్చి అమెరికా, చైనాల మధ్య సమాలోచనలు జరుగడం ఇది 75 వ సారి.

ఫార్మోజావ్యవహారంపై1955నుండి అమెరికా చైనాలమధ్య జెనీవాలో సమాలోచనలు సాగుతూ నేవచ్చాయి. 1957 డిసెంబర్‌లో 74 వ సమాలోచనలు విఫలించాయి. ప్రస్తుత తీవ్ర పరిస్థితి దృష్ట్యా ఆ సమాలోచనలు తిరిగి నేడు ప్రారంభింపబడ్డాయి.

ఈ చర్చలు కనుక సత్వర విజయవంతకాళాల్ని సూచించే పక్షంలో అమెరికా- చైనా విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలకు ఇవి దారితీయగలవని అమెరికన్ వర్గాలు భావిస్తున్నాయి.

ఉభయ రాయబారులూ మాత్రం నవ్వు ముఖాలతోనే నేటి చర్చల తరువాత వెలికి వచ్చారు.

శిఖరాగ్ర చర్చలు జరుగక పోవడానికి రష్యా కారణం

వాషింగ్టన్, సెప్టెం 15: గత శుక్రవారంనాడు జెకోస్లొవేకియా ప్రభుత్వానికి అమెరికా అందజేసిన ఒక నోట్‌లో శిఖరాగ్ర సమావేశం జరుగకుండా అష్ట దిగ్బంధనంచేసినది రష్యా అని ఆరోపించబడినట్లు అధికారరీత్యా వెల్లడింపబడింది. రష్యా పాశ్చాత్య ప్రతిపాదనల్ని అంగీకరింపకపోగా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయలేదని ఆనోట్‌లో ఉంది.

శిఖరాగ్ర చర్చల విజయానికి తాను తోడ్పడుతానని జెకోస్లొవేకియా ప్రభుత్వం హామీ ఇచ్చినందుకు అమెరికా హర్షం వెల్లడిస్తూ ప్రధాన సమస్యలపై నిక్కచ్చిగా చర్చలు జరిగి ఒప్పందాలు కుదిరేట్లయితే శిఖరాగ్ర చర్చలు చాల అవసరమేనని భావించింది. ఈ చర్చలలో జెకోస్లొవేకియా హాజరుకావడాన్ని అమెరికా ఒప్పుకుంటుందనీ ఏమైనా పాల్గొనే దేశాల సంఖ్య పరిమితంగా ఉండాలనీ అజెండా తేలనిదే హాజరు కావలసిన దేశాల విషయం ఇప్పుడే తేల్చడం అనంభవమనీ అమెరికా వ్రాసింది.

దూరప్రాచ్యంపై కొన్ని అభిప్రాయాలు

సెనేటర్ మైన్ మాన్స్ఫీల్డ్ (డెమాక్రాట్-టెక్సాస్) నిన్న ఒక ప్రకటన చేస్తూ ఫార్మోజా రక్షణకు క్విమోయ్, మట్సుదీవులు అక్కరలేదు కాబట్టి వాటిని వదిలివేయాలని సూచించాడు. డల్లెస్ తన విధానం మార్చుకోకపోతే అణుయుద్ధ ప్రమాదం ఉందని అతడు హెచ్చరించాడు.

న్యూఢిల్లీ,సెప్టెం 15: ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ హీరేన్ ముఖర్జీ (కమ్యూ) తెచ్చిన వాయిదా తీర్మానంపై ప్రసంగిస్తూ బొంబాయికి సమీపంలో ఉన్న ఎలిఫెంటా దీవి ఎలాంటిదో చైనా ప్రధాన భూభాగానికి క్విమోయ్, మట్సూ దీవులు అలాంటివని పోల్చిచెప్పారు.

ఎలిఫెంటా దీవిలో ఎవరో కూర్చొని బొంబాయిమీద దాడిచేయడం మనం సహించగలమా అని ఆయన ప్రశ్నించారు.

సీటోకు ఫార్మోజా?

బాంకాక్, సెప్టెం 15: సీటోలో ఫార్మోజాకు సభ్యత్వ మివ్వాలని ఫిలిప్పీన్స్ ప్రతినిధి చేసిన సూచనను నేడిక్కడ జరిగిన సీటో కౌన్సిల్ సమావేశంలో తాయ్‌లాండ్ ప్రతినిధి వ్యతిరేకించాడు. ఫార్మోజా సమస్య రెండు చైనాల మధ్య సమస్య అనీ అదీ కాక సీటోకు చేయవలసినపని చాలా ఉందనీ ఆయన విలేఖరులతో అన్నాడు, రేపటినుండి మూడుదినాలు ఇక్కడ జరిగే సీటో సైనిక సలహాదార్ల సమావేశాన్ని తాయ్‌లాండ్ ప్రధాని రక్షణమంత్రి అగుకిటిచారన్ ప్రారంభిస్తాడు.

చర్చాపట్ల జాతీయ చైనా అసెంబ్లీ దృక్పథం

తైపే, సెప్టెం 15: నేడు సమావేశమైన క్యుమింగ్‌టాంగ్ అసెంబ్లీ ప్రస్తుతం ప్రారంభమైన అమెరికా-చైనా సమాలోచనలను గూర్చి ఆలోచించి యీ సందర్భంలో జాతీయ చైనా న్యాయమైన ప్రయోజనాలకు, స్థాయికి భంగకరమయ్యే ఏ రాజీ ప్రతిపాదనచైనా సరే వ్యతిరేకించగలదని ప్రకటించింది. కమ్యూనిస్టు చైనాను తృప్తిపరచదలిచే ప్రయత్నం ఏమాత్రం కూడదని స్నేహరాజ్యాలను జాతీయ చైనా అసెంబ్లీ హెచ్చరించింది. పైగా చైనా ప్రధాన భూభాగం మీదికి కాల్పులు ప్రారంభించాలనికూడ అమెరికాను అభ్యర్థించింది.

న్యూయార్క్‌కు మీనన్ చేరిక

న్యూయార్క్, సెప్టెం 15: భారత రక్షణ మంత్రి శ్రీ వి.కె. మీనన్ యూనో 18 వ జనరల్ అసెంబ్లీలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడానికై లండన్‌నుండి నేడిక్కడికి చేరారు. ఆర్థర్ లాల్ ఆయనకు స్వాగతమిచ్చారు. విలేఖరులతో మాట్లాడుతూ ఆయన కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం కల్పిస్తే ప్రపంచ శాంతికి ఎంతో దోహదపడినట్లు కాగలదన్నాడు. ఆయన అసెంబ్లీ ప్రారంభమైన తర్వాత కొన్నాళ్ళుండి తిరిగి ఇండియాకుపోయి మళ్ళీ వస్తారట. అయితే మీ దేశంలో సమస్యలున్నాయా అని ప్రశ్నించగా అసలు మా దేశంలోని సమస్యలన్నీ ముఖ్యమైనవే నని ఆయన జవాబిచ్చారు.

(యు. పి. ఐ)

కేంద్ర మంత్రుల ఎలక్ట్రిసిటీ ఖర్చులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

రెవిన్యూ మరియు పౌరవ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు రాజ్యసభలో శ్రీ అవినాశలింగం చెట్టియార్ ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి చెల్లించే ఆదాయం పన్ను రేట్లను తెలుసుకొనే నిమిత్తం కేంద్ర మంత్రులయిందు అయ్యే ఎలక్ట్రిసిటీ, నీటి లెక్కలు తీయబడుతాయన్నారు

ఫర్నిచర్‌తో కూడిన యిండ్లను యివ్వడాన్ని ప్రస్తావించి వాటి కిజీతంలో 12 న్నర శాతం తీసుకొంటున్నారని మంత్రి అన్నారు.

పటాస్కర్ తీర్పు అమలుకై బిల్లు

పార్లమెంటు బడ్జెటు సమావేశంలో ప్రతిపాదింప బడగలదని హోంమంత్రి

కొత్తఢిల్లీ, సెప్టెం 15

ఆంధ్ర మద్రాస్ సరిహద్దు వివాదాన్నిగూర్చి పటాస్కర్ ఇచ్చిన తీర్పును అమలు పరచుటకు పార్లమెంటు బడ్జెటు సమావేశంలో ఒకబిల్లు ప్రతిపాదించ బడగలదని నేడు రాజ్యసభలో హోంమంత్రి పండిట్ పంత్ తెలిపారు.

ఈసందర్భంగా వేయబడిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ బిల్లులో చేర్చవలసిన నిబంధనలగూర్చి రాష్ట్రపతి శాసనలనుండి ప్రతిపాదనలు అందాయని వానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు. బిల్లు ముసాయిదా సిద్ధం చేయబడిన తర్వాత ఉభయ రాష్ట్రాల శాసనసభల అభిప్రాయాన్ని గ్రహించే నిమిత్తం వానికి నివేదించడమవుతుంది.

పటాస్కర్ తీర్పులో సరిహద్దునివాదాల పరిష్కారానికి ఏమయినాసాధారణ సూత్రాలు ఇతర సరిహద్దు వివాదాలగూర్చి అనుసరణీయమైనవి పొందుపరచబడినవా అని వేయబడిన ఒకప్రశ్నకు అట్టివేమీ లేవని వివాదంలోగల సరిహద్దు నిర్ణయానికి రెండు రాష్ట్రప్రభుత్వాలు ఈ అవార్డులోని కొన్ని సూత్రాల అంగీకరించాయని వీనిని ఇతరరాష్ట్రాలు తమ సరిహద్దు వివాదాలలోఅనుసరించడం లేకఅనుసరించకపోవడం వాని ఇష్టానిష్టాలపై ఆధారపడి ఉండగలదన్నారు

మధ్యప్రదేశ్‌కుకూడా శాసనమండలి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15

మధ్యప్రదేశ్‌కు శాసన మండలిని ఏర్పాటు చేయడానికి ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించబడిన బిల్లు ఈ సమావేశంలోనే పార్లమెంటులో ప్రతిపాదించబడుతుందని న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ గణేశోత్సవాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 15

నారాయణ గూడ శ్రీ గౌతమ భక్తసమాజ్ యాజమాన్యంలో సెప్టెంబర్ 16 నుండి 20 వరకూ గణేశఉత్సవాలు జరుగుతాయి. కార్యక్రమ వివరాలుఇవి:

మంగళవారం 16-9-58 ఉదయం: 10-00 గణేశ ప్రతిష్ఠ, సాయంత్రం 6-30 మేయరు శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజ్ ప్రారంభోత్సవం, 7-00 ఫైన్ ఆర్ట్సు అకాడమీ వారిచే వినోద కార్యక్రమము, 9-00 శ్రీసాయిలీల మందిరము వారిచే హిందీ మరియు తెలుగు నాటకములు, బుధవారము 17-9-58 సాయంత్రం7-00 'చిన్నమ్మ కథ', 'చిన్నకోడలు','నాయిల్లు' 'పెద్దమనుష్యులు' చిత్రములలో నటించిన చి॥ కిళాంతి రాజకుమారి అండ్ పార్టీ నృత్య ప్రదర్శనం, 10-00 హరికథా కాలక్షేపము-మొలుగు వెంకటరామాచారిగారు, గురువారము 18-9-58 సాయంత్రం: 6-00 గౌతమ భక్తసమాజమువారిచే వినోద కార్యక్రమము, 8-30 గం. సన్‌మిత్ర నాట్యకళాసమితి వారిచే "స్వరాజ్ కామన్" అను హిందీ నాటకము, శుక్రవారం 19-9-59 సాయంత్రం:7గం. గోవిందరాజ్ భట్ మరియు వారి బృందము వారిచే వినోద కార్యక్రమం, 10 గం. భజన, శనివారం 20-9-58 ఉదయం: 9 గం. బాలక్రీడా వినోదములు, సాయంత్రం: 6-30 గం. పురస్కార వితరణ, 8 గం. విసర్జనం. ఊరేగింపు

సికింద్రాబాదులో

16-9-58 నుండి 20-9-58 వరకు గణేశ మహోత్సవములు జరుపబడును. స్థలము: రావుసాహేబు బూర్గుమహాదేవ్ హాలు (కింగ్స్‌వే-సికింద్రాబాద్) కింది కార్యక్రమం ప్రకారం ప్రముఖుల ఉపన్యాసాలు ఏర్పాటు చేయబడినవి: మంగళవారము (16-9-58): న్యమంతకోపాఖ్యానము శ్రీ శిరోమణి శాస్త్రుల విశ్వనాథ శర్మ వేదములు-రామాయణము: శ్రీ సంతాన గోపాలాచార్యులు బుధవారము (17-9-58): ఆధునిక జగత్తు-విఘ్నేశ్వరోపాసన శ్రీ వేమూరి సుబ్రహ్మణ్యశాస్త్రి గురువారము (18-9-59): మనుచరిత్రలోని ప్రవరుడు డా॥ దివాకర్ల వెంకటావధాని శుక్రవారము(19-9-58): భాగవతము-నవరసములు శ్రీ శిరోమణి సుబ్రహ్మణ్యశాస్త్రి శనివారము (20-9-58): విఘ్నేశ్వరుడు-సాహిత్య సంప్రదాయములు శ్రీ వేటూరి ఆనందమూర్తి.

కేరళపై ప్రచారంద్వారా ఓట్లు పొందగలమనుకోడంవట్టిభ్రమ

ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెసు చేసే ఆరోపణల్లో సత్యమేమాత్రం లేదని కేరళ న్యాయమంత్రి భావం

మద్రాసు, సెప్టెంబర్ 15

'కేరళ రాష్ట్రంలో ఆస్తులకు ప్రాణాలకు భద్రత లేదంటూ బయలుదేర తీస్తున్న నినాదంలో పసలేదు. ప్రజల్లో నైతిక దార్ఢ్యాన్ని అధికారుల్లో విశ్వాస పాత్రతను భంగ పరచడానికే ఆ నినాదం ఉద్దిష్టమైంది. ఈ నినాదంతో ఓట్లు సంపాదించాలనుకోడంవట్టి భ్రమ' అని కేరళ న్యాయమంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

కేరళ ప్రభుత్వానికి అంతర్యుద్ధం పట్ల నమ్మకం లేదనీ అసలా దృష్టి కూడా లేదనీ కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రతిపక్షాలు ప్రచ్ఛన్న యుద్ధాన్ని సాగిస్తున్నాయనీ కేరళలో జరిగినవంటున్న రాజకీయ హత్యలన్నీ ప్రతికా ప్రచారానికి చెందిన రాజకీయ హత్యలు మాత్రమేననీ శ్రీ కృష్ణయ్యర్ అన్నారు. ప్రతిపక్షాలు తమ శక్తియుక్తుల్ని యీ ప్రచ్ఛన్న యుద్ధచర్యలతో వృథా పరిచేకన్న కేరళ ప్రభుత్వ కార్యక్రమాలతో సహకరిస్తే మంచిదంటూ ఆయన మాకు కొంత గడువిచ్చి అప్పుడు మేమేమీ చేయలేకపోతే ప్రచారం చేసి మమ్మల్ని పదవులనుండి దింపడం సబబు అని అన్నారు.

గత 18 నెలల్లో కేరళలో నేర ప్రవృత్తి ఇతర రాష్ట్రాలకన్న తక్కువలో ఉందనీ ప్రతిపక్షాలు చెప్పే విషయాలలో సత్యంకన్న కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయాలన్న కాంక్ష ఎక్కువ ఉన్నదనీ శ్రీ కృష్ణయ్యర్ తెలిపారు.

కేసుల ఉపసంహారణలన్నీ ఆయా కోర్టుల అనుమతితోనే జరిగాయనీ వీటివల్ల లాభపడినవారు 5 శాతం కమ్యూనిస్టులైతే మిగిలిన 95 శాతం ఇతరులేనని కేరళ న్యాయమంత్రి పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం న్యాయ విభాగంతో జోక్యం కల్పించుకుంటున్నదన్న ఆరోపణలో ఉన్నంత అబద్ధం మరెక్కడా కనిపించదని కూడా ఆయన అన్నారు. తబాదిలాలు మున్నగునవన్నీ రాష్ట్ర హైకోర్టు అనుమతి ప్రకారం పరిపాలనావసరాలకే ఉద్దేశింపబడ్డాయని ఆయన పేర్కొన్నారు.

కేరళలో హింసాస్వరూపాలు దాల్చిన ఆందోళనల వెనుక కాంగ్రెసు ఉన్నదని ఆయన తెలిపారు. అఖిలభారత కాంగ్రెసు యీ మధ్య కేరళలో జరిగిన సంఘటనలతో కాంగ్రెసుకు సంబంధం లేదనిగాని లేదా కేరళలోనిహింసాప్రవృత్తిగరవాడీయమనిగాని స్పష్టంగా ప్రకటించవలసిందిగా ఆయన ఛాలెంజి చేశారు

హిందూ మహాసభ: కేరళ

న్యూఢిల్లీ, సెప్టెం 15: కేరళ ప్రభుత్వపు దారిలో పిలైనన్ని ఆటంకాలు కల్పిస్తూ దాన్ని బలహీన పరచడానికే కాంగ్రెసు పార్టీ కంట్రోలులో ఉన్న కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నందుకు తీవ్ర ఆందోళనాత్మక దృక్పథాన్ని వెల్లడిస్తూ నేడు అఖిలభారత హిందూ మహాసభ కార్యవర్గం తీర్మానం కావించింది. ప్రతిపక్షం యీనాటికి ఒక్క రాష్ట్రంలోనే అధికారంలో ఉంది. అయినప్పటికీ కాంగ్రెసు చేస్తున్న ఆందోళన చూస్తే ప్రజాస్వామ్యం ప్రకారం ఎన్నికై వచ్చిన ప్రతిపక్షం కూడా అధికారంలో ఉంటే కాంగ్రెసు సహించలేదని వ్యక్తపరుతున్నదని మహాసభ తీర్మానంలో పేర్కొనబడింది.

కమ్యూనిస్టు పార్టీ భౌతికవాద తత్వంతో మహాసభ ఏకీభవించజాలకపోయినప్పటికీ కాంగ్రెసు అనుసరిస్తున్న అసహన విధానంపట్ల నిరసన వల్ల ఒక ప్రతిపక్షం హోదాలో కమ్యూనిస్టు పార్టీకి మద్దతునిస్తున్నదనీ కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు కాంగ్రెసు ప్రజాస్వామ్య పద్ధతులవలంబిస్తే అభ్యంతరం ఉండదనీ మహాసభ తీర్మానించింది

విదేశాంగ విధానం తీర్మానం

భారతదేశ భౌగోళికస్థితి దృష్ట్యాను పాకిస్తాన్‌తో మనకుగల విభేదాల దృష్ట్యాను ముస్లిం దేశాల పరంపర మొరాక్కో వరకూ అవిచ్ఛిన్నంగా వ్యాపించిఉన్న దృష్ట్యాను అరబ్ జాతీయ వాదాన్ని ఇండియా బలపరచడం సాధ్యంగా లేదని విదేశాంగ విధాన తీర్మానంలో మహాసభ కార్యవర్గం పేర్కొనింది.

ఫార్మోజా ప్రాంతంపై చైనా కావించిన దురాక్రమణను పేర్కొనకుండానే చైనాను ఇండియా బలపరుస్తుండడాన్ని మహాసభ విమర్శించింది అనవసరంగా అంతర్జాతీయ విషయాలపై మన అభిప్రాయాలు వెల్లడించడంవల్ల మనం సహాయాన్ని ఆశిస్తున్న దేశాలే వ్యతిరేకంగామారే ప్రమాదం ఉందని హెచ్చరించబడింది.

(యు పి. ఐ)

రాజారామేశ్వరరావు విరాళంతో వనపర్తిలో ప్రయివేట్ పాలిటెక్నిక్

అఖిలభారత సాంకేతిక విద్యాసంస్థ దక్షిణప్రాంతీయ సంఘం సిఫారసు

మద్రాసు, సెప్టెం 15

హాస్టళ్ళను నిర్మించే నిమిత్తం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగు శాఖకూ, తణుకులోని యు వి. యం. పాలిటెక్నిక్‌కూ, గూడూరులోని ప్రభుత్వ గని విజ్ఞాన సంస్థకూ, విగూఢ నగర్‌లోని వెల్లియచామీ నాయర్ పాలిటెక్నిక్‌కూ బుణాలను యివ్వాలని అఖిలభారత సాంకేతిక విద్యా సంస్థ శాఖలూకు దక్షిణ ప్రాంతీయ సంఘం సిఫారసు చేసింది. ఈ సంఘం పదో సమావేశం మద్రాసు విశ్వవిద్యాలయం సిండికేటు గదిలో జరిగింది మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారు అధ్యక్షత వహించారు.

కేంద్రవైజ్ఞానికపరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ సాంకేతిక విద్యా సంయుక్త సలహాదారుడు శ్రీ జి. కె. చందిరామనీ ప్రత్యేకాహ్వానంపై యీ సమావేశానికి హాజరైనారు,

ప్రైవేటు రంగంలో, రాజా శ్రీ రామేశ్వరరావు (ఎం పి) బహూకరించిన స్థలం, నిధులతో వనపర్తిలో ఒక పాలిటెక్నిక్‌ను నెలకొల్పాలని కూడా యీ కమిటీ సిఫారసుచేసింది. మణిపాల్‌లో నెలకొల్పిన ప్రైవేటు ఇంజినీరింగు కళాశాల అభివృద్ధిని యీ సంఘం చర్చించి, యీ విషయమై పరిశీలనలు జరపడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించింది.

పరిపాలనా సంస్కరణల విధానంపై ప్రజాభిప్రాయం

ఆత్మకూరు ఉపఎన్నిక తీర్పును స్వీకరించాలని కమ్యూనిస్టుల నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

ప్రభుత్వ భూసంస్కరణల విధానంపై ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడానికి నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంనుండి జరగనున్న ఉపఎన్నికఫలితాన్నే తీర్పుగా స్వీకరించడానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినది.

కేంద్ర మంత్రిగా నియమించబడిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి శాసనసభా సభ్యత్వానికి రాజీనామా యివ్వడం వలన ఈఉపఎన్నిక జరుగుతున్నది

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ నిన్న విజయవాడలో మూడురోజుల సమావేశాన్ని ముగిస్తూ కాంగ్రెసు అభ్యర్థిని ఓడించడానికి మంచి అభ్యర్థిని ఎంపికచేయడానికి యితర ప్రతిపక్షాలు, వ్యక్తులతో చర్చలు జరపే నిమిత్తం శ్రీచండ్రా రాజేశ్వరరావు, టి. సత్యనారాయణ, జి. ఎల్లమందా రెడ్డిలతో ఒకకమిటీని నియమించినది.

ప్రభుత్వ భూమి విధానానికి వ్యతిరేకంగా తమ తీర్పు నివ్వాలిందిగా ఆత్మకూరు ఓటర్లకు కమిటీ విజ్ఞప్తి చేసింది.

భూసంస్కరణల విషయమై ప్రభుత్వ విధానానికి నిరసన తెల్పడానికి ప్రతిపక్షాలు, యితరుల సమావేశాన్ని జరపాలని కూడ పార్టీ భావిస్తున్నది. (యు.

కారుప్రమాదంలో న్యాయవాదిమృతి

మరిద్దరికి తీవ్రగాయాలు

పూనా, సెప్టెం 14

మొన్నసం ంవంతెనవద్ద ఒకఆటో రిక్షా ఢీకొనగా కె. వి. మేనవలికర్ అనే ప్రముఖ న్యాయవాది చనిపోయారు. రిక్షాడ్రైవరు, న్యాయవాది క్లయంటు తీవ్రంగా గాయపడినారు.

.....

బోటు ప్రమాదంలో 27 గురి దుర్మరణం

కలకత్తా, సెప్టెం 15

హుగ్లీనదిలో మొన్న రాత్రిజరిగిన బోటుప్రమాదంలో 27 గురు చనిపోయారని తెలుస్తున్నది. ఆ బోటు ఒక లాంచికి ఢీకొన్నది. అందున్న 32గురిలో ఐదుగురు రక్షించ బడ్డారు.

.....

శీతాకాలంలో బాలికల శిబిరాల నిర్వహణ

మంత్రిశ్రీమందుములవిజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 15

భారత సేవక సమాజ్ యాజమాన్యంలో వచ్చే శీతాకాలంలో బాలికల శిబిరాల్ని ఏర్పాటుచేసే సందర్భంలో సమాజ సలహాదారుడయిన కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు, యువజన కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎన్. నారాయణదాస్‌తో కలసి సెప్టెంబర్ 11వ తేదీన రాజాబహదూర్ మహిళాకళాశాలను సందర్శించారు. శాసనమండలి అధ్యక్షుడు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు, కళాశాలప్రిన్సిపాల్ మంత్రికి స్వాగతమిచ్చారు.

మంత్రి విద్యార్థినులనుద్దేశించిప్రసంగిస్తూ సమాజ కార్యక్రమాన్ని వివరించారు. సమాజ్ తరపున నిర్వహించబడే సాంఘిక, జాతీయ పునరుద్ధరణ కృషిలో అధికశ్రద్ధ గైకొనవలసిందిగా శ్రీ నర్సింగరావు బాలికలనుకోరారు. బాలికల శిబిరాల్లో శీతాకాల శిబిరము మొదలిడినారు.

సెప్టెంబర్ 12న శ్రీ మందుముల నర్సింగరావు, శ్రీ నారాయణదాస్ వారాయణగూడ ఆంధ్రబాలికల మల్లి వర్వస్ ఉన్నత పాఠశాల, హైదర్‌గూడ బాలికలఉన్నతపాఠశాల, ప్యాట్లీ బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అక్టోబర్ 23 నుండి నవంబర్ 5 వరకూ ఉన్నతపాఠశాల బాలికల కొరకు ఏర్పాటు చేయబడే శిబిరాలలో పాలొనవలసిందిగా మంత్రి విద్యార్థినులను విజ్ఞప్తిచేశారు.

టెండర్లు

డి. డిస్ట్రిక్ట్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా-హైదరాబాద్-4. వారు దిగువ చూపబడిన పూర్తి ఆహార పదార్థములు లేక ఏ ఒకటిగాని కంట్రాక్టు తేదీనుండి 1 సంవత్సరము వరకు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 1958 సెప్టెంబర్ 25 తేదీలోపు అందజేయవలెను.

(1) డైరీ ప్రొడక్ట్సు.
(2) పరిశుభ్రమైన కూరలు మరియు పండ్లు.
(3) జేకరి ప్రొడక్ట్సు.
(4) కోళ్ళ ప్రొడక్ట్సు
(5) ఫిగ్గరి ప్రొడక్ట్సు.
(6) చేప.
(7) మటన్.
(8) వంట సరుకులు
(9) కాంటిన్ స్టోర్స్.
(10) ఎరేటెడ్ వాటర్స్, మృదు పదార్థములు & ఐస్.

మంచిరకపు వస్తువులు కానట్లయితే తక్కువ రేటుకు అంగీకరించక, ఏ కారణము చూపక టెండర్లు నిరాకరించుటకు డిస్ట్రిక్ట్ వారు హక్కు కలిగియున్నారు.

ఇంకా ఇతర వివరములు కావలసినచో ఆఫీసు పనిచేయు రోజులలో ఉ॥ 10-30 నుండి సా॥ 5-00 గం॥ వరకు పొందవచ్చును.

జి. గోపాలకృష్ణనాయుడు, డిస్ట్రిక్ట్. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్, కాలేజి ఆఫ్ ఇండియా. హైదరాబాద్-4

ప్రెసిడెంట్ ఫౌన్‌టెన్ పెన్

విళంబి సం॥ భాద్రపద శుక్ల తదియ ఉ 7-13 ఉపరి చవితి రా 7-6 చిత్త ఉ 9-14 ప వ 2-18 తెల: 9.45 వరకు స్వర్ణ గౌరీవ్రతం, వినాయక చవితి (శాలివాహన శకము 1880) 1958 సెప్టెంబర్ 16 మంగళవారము

విళంబి సం॥ భాద్రపద శుక్ల తదియ ఉ॥ 1-23 [illegible] ఉ॥ [illegible] 6-56 [illegible] 12-7 తెల; 1-36 వరకు (శాలివాహన శకము: 1880) 1958 సెప్టెంబర్ 17 బుధవారము

దండము

"భారతీయధర్మశాస్త్రం ప్రకారము దండము సాధుపుంగవుల చేతులలో వుండాలి. కాని నేడు ఆ దండము పోలీసు వారి చేతులలో అలంకరింపచేయబడింది. సాధుపుంగవుల హృదయాలలో జ్ఞానము సత్యము నిండి ఉంటాయి. కాని పోలీసు వారి హృదయాలలో అవి యేమాత్రం ఉండవు.

— వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 16

మంగళ వారము

సాలార్ జంగ్ మ్యూజియమ్

లోకసభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానముగా, భారతప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీ హుమాయూన్ కబీరుగారు చేసిన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వము హైదరాబాదు నగరములోని సాలార్ జంగ్ మ్యూజియంను తన యధీనములోనికి తీసికొని నిర్వహించుటకు నిశ్చయించినదని తెలియజేయబడినది. ఈ మ్యూజియంను జాతీయ వస్తుప్రదర్శనశాలగా నిర్వహించుట జరుగగలదని శ్రీ హుమాయూన్ కబీరు గారు తెలిపియున్నారు.

మనదేశములో ఉత్తమమైన జాతీయ వస్తు ప్రదర్శనశాలలు మిక్కిలి తక్కువయనియే చెప్పవలెను. ఈ వస్తు ప్రదర్శనశాలలలో సాలార్ జంగ్ మ్యూజియం సర్వవిధాల ముఖ్యమైన దగినది. ఇందలి వస్తుసముదాయమును పరిశీలించినప్పుడు జాతీయవస్తు ప్రదర్శనశాల యొక్క స్థాయి దీనికి కలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ వస్తుప్రదర్శనశాలను కేంద్రప్రభుత్వము స్వాధీనముచేసికొనినందువలన, దానిఅభివృద్ధికి ఇంకాధికమైనఅవకాశాలు లభించగలవని ఆశించుచున్నాము.

సాలార్ జంగ్ మ్యూజియంలో అపూర్వమైన వస్తుసముదాయము పుష్కలముగాకలదు. ఇందులోఅద్వితీయమైన కళా సౌందర్యమునకు ఉటపట్టులైన వస్తువులు అధికసంఖ్యలో కలవు. వానిని పరిశీలించినప్పుడు సంభ్రమాశ్చర్యములు కలుగుచుండును. ఈ వస్తు సముదాయముయొక్క సేకరణ సామాన్యమైన కార్యము కాదు వివిధ దేశాలలోని వివిధ కాలాలయందలి, వివిధతరాలకు చెందిన వస్తువులు ఎన్నియో యీ మ్యూజియంలోకలవు ఈ వస్తు ప్రదర్శనశాలను ఒక సంస్థగాని లేక ఒక వ్యవస్థగాని సేకరించుటజరుగలేదు, ఒక వ్యక్తియీ సేకరణను గావించినాడని తెలుసుకొన్నప్పుడు మన ఆశ్చర్యము ఎన్నియో రెట్లు అతిశయించుచున్నది. ఎంతధనము వెచ్చించినప్పటికిని, లభ్యము కాజాలని అపూర్వవస్తు సముదాయము ఎంతయో యీ ప్రదర్శనశాలయందుకలదు. ఇటువంటి ప్రదర్శనశాలను స్వాధీనము గావించుకొని, అభివృద్ధి చేయవలెనని కేంద్రప్రభుత్వము నిర్ణయించుట హర్షించదగినసంగతి, ఈమధ్యకేంద్రసాంస్కృతికవ్యవహారాలశాఖ మంత్రిగారు హైద్రాబాదు నగరానికి విచ్చేసినప్పుడు యీ సాలార్ జంగ్ మ్యూజియంను పరిశీలించియుండిరి, కళలను పోత్సహించగల సంపన్నుల యుగము అంతరించినది. అందుచేత ప్రభుత్వము యీ బాధ్యతను స్వీకరించవలసి యుండును కేంద్రప్రభుత్వము గావించినిర్ణయము యీబాధ్యతా స్వీకరణమునకు అనుగుణముగా నున్నది.

ఈవస్తు ప్రదర్శనశాల రకు ఉత్తమ భవన నిర్మాణము అవసరమైయున్నది ఈ భవననిర్మాణముకొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అయిదులక్షల రూపాయలను ఇచ్చుటకు అంగీకరించినట్లు యీ సందర్భములో మరొక ప్రశ్నకు సమాధానముగా కేంద్రసాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రిగారు లోకసభలో తెలిపి యున్నారు. మొత్తముమీద, యీవిధముగా యీ మ్యూజియంను అభివృద్ధి చేయుటకు సంపూర్ణశ్రద్ధవహించబడగలదని తెలుసుకొనుటకు మిక్కిలిసంతోషించుచున్నాము, సాలార్ జంగ్ మ్యూజియం అఖిలభారత స్థాయిలో జాతీయ వస్తుప్రదర్శనశాలగా రూపొందించబడుట హైద్రాబాదు ప్రజలకు హర్షప్రదమైన సంగతి.

రాష్ట్ర అధికారభాష

క్రమేణా తెలుగును ప్రవేశపెట్టాలనే అంశంపై ప్రభుత్వ యోచన: ఉర్దూకు సముచిత స్థానం

హైదరాబాద్, సెప్టెంబరు 15

తెలుగును క్రమేణా రాష్ట్ర అధికార భాషగా ప్రవేశపెట్టే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించినది. అందు యింకా యిలా ఉన్నది:

"స్థానిక పరిస్థితులలో వీలైనంత ఎక్కువగా, యీ విధానమును అనుసరించి, దానిని అమలుపరచవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాధికారులకు ఉత్తర్వుచేసింది.

నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉర్దూభాషకు న్యాయమైనస్థానం లభించలేదని పేర్కొంటూ ఇటీవల ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులుకూడా పంపబడినవి. యథార్థ పరిస్థితులను సరిగా అవగాహన చేసికోనందువల్లనే ఇటువంటి ఆరోపణలు జరుగుతున్నవి. 1956 నవంబరు 1 వ తేదీకి పూర్వం, హైదరాబాదు రాష్ట్రంలో ఇంగ్లీషు అధికార భాషగా వుంటూఉండేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణానంతరం కూడా పరిస్థితి అదేవిధంగావుంది. పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో ఉర్దూభాషను ప్రాంతీయ భాషలలో ఒకటిగా ప్రకటించకపోయినా, తెలంగాణాలోని తాలూకా రెవిన్యూ ఆఫీసులలోనూ, జిల్లా కలెక్టర్ల ఆఫీసులలోనూ దానిని విరళంగా వాడుతుండేవారు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు కలవకముందు హైదరాబాద్ సహా తెలంగాణా జిల్లాలలో ఉర్దూకు ఏస్థానం వుండేదో ఇప్పుడూ అదేస్థానం వుంది.

ఉద్యోగాలకు సంబంధించినంత వరకు, ఆంధ్ర అ్యుడిషియల్, మినిస్టీరియల్ సర్వీసులలోకి నేరుగా అభ్యర్థులను నియమించుకొను సందర్భంలో, ఇప్పుడు ఉర్దూ భాష ప్రాంతీయ భాషగా గుర్తించబడింది పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం లాంఛనప్రాయంగా ఆ విధంగా గుర్తించనప్పటికీ, ఇప్పుడు ఆవిధంగా గుర్తింపు జరిగింది. దీని ఫలితమేమంటే, తెలుగులో ప్రారంభ భాషాయోగ్యతలేని తెలంగాణా ప్రాంత అభ్యర్థులుకూడా యీ సర్వీసుల రిక్రూట్ మెంట్ పరీక్షలలో పోటీ చేయుటకు అనుమతించబడుతున్నారు. వారు ప్రశ్నలకు జవాబులను ఉర్దూభాషలోనే వ్రాయటానికి కూడా సౌకర్యం లభించింది.

రెండవ భాషా పరీక్షలు నిర్ణయించబడినకొన్ని గెజెటెడ్ నాన్ గెజెటెడ్ సర్వీసుల సందర్భంలో ఉర్దూకూడా ద్వితీయ భాషగా పరిగణించబడి రాష్ట్రంలోని యితర ప్రాంతీయ భాషలతో సమానస్థాయి పొందింది.

పూర్వంలోగానీ, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన అనంతరంగానీ ఉర్దూ యీ రాష్ట్రంలో అధికారభాషగా గుర్తించబడలేదు. అంటే పరిపాలనా వ్యవహారాలు నడపటానికి అధికార భాషగా అది గుర్తించబడలేదు. అయితే నలుగురు మాట్లాడుతూ, మిగిలిన వారికి అర్థమవుతూ రాష్ట్రంలో ప్రధాన భాషఅయిన తెలుగుకూడా రాష్ట్ర అధికారభాషగా గుర్తించబడలేదు. అయితే క్రమేణా దీనిని అధికారభాషగా చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఉర్దూ భాషలో అర్జీలు అపిళ్ళు పంపదలచుకున్నవారు స్వేచ్ఛగా పంపుకోవచ్చు ఇంగ్లీషులోనో, తెలుగులో నో వ్రాసినఅర్జీని ఏవిధంగా అఫీసుల్లో చూస్తారో, అదే విధంగా ఉర్దూలో వున్న వాటినికూడా పరిశీలించ నిర్ణయం చేస్తారు.

కలయికకు పూర్వం వున్నమాదిరిగా, ఇప్పుడుకూడా తెలంగాణా ప్రాంతములో ఉర్దూ కోర్టు భాషలలో ఒకటిగా చలామణి అవుతున్నది.

అంతేకాక సభాపతి అనుమతితో శాసనసభలోనూ, అధ్యక్షుని అనుమతితో శాసన మండలిలోనూకూడా ఉర్దూలో మాట్లాడవచ్చు.

పాఠశాలలలో ఉర్దూ

హైదరాబాద్ నగరంలోనూ, ఇతర తెలంగాణా జిల్లాలలోనూ అనేక పాఠశాలలలో ఇప్పుడుకూడా ఉర్దూలో విద్యాభ్యాసం జరుగుతున్నది. అంతేకాక కేవలం ఉర్దూ మాతృభాషగా గల విద్యార్థులకే ఉద్దేశించబడిన పాఠశాలలుకూడా చాలా వున్నవి. వాటిలో ఉర్దూలోనే విద్యాబోధన జరుగుతున్నది. ఇతర పాఠశాలలలో, విద్యార్థులుండి అవసరము కలిగినప్పుడు, ఉర్దూ బోధన తరగతులు ప్రారంభించి నడపటానికి ఏర్పాట్లు వున్నవి. అటువంటి పాఠశాలలలో ఉర్దూలో విద్యాభ్యాసం చేయదలచిన విద్యార్థులు చేరి చదువుకోవచ్చు, కాగా ఉర్దూ మాతృభాషగా గల విద్యార్థులకు ఉర్దూ బోధన సౌకర్యాలు పొందటానికి పాఠశాలల్లో చాలా అవకాశాలు ఏర్పాటు చేయబడినవి

ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవితంలో అన్ని రంగాలలోనూ ఉర్దూభాషకు అవసరమైనంత ప్రాధాన్యము ఇచ్చింది. ఈ విషయాలన్నింటి దృష్ట్యా, కొందరిలో ఏర్పడిన అనుమాన వాతావరణం పూర్తిగా తొలగిపోగలదనీ, రాష్ట్రాల పునర్నిర్మాణానంతరం ఉర్దూభాష తగినప్రాధాన్యం పొందకుండా వెనుకకు నెట్టివేయబడుతున్నదనే భయాందోళనలు తొలగిపోగలవనీ ప్రభుత్వం ఆశిస్తున్నది.

.....

భారతదేశ ఆర్థికాభివృద్ధి

శ్రీమురార్జీ ఆశాభావం

న్యూయార్క్, సెప్టెం 15

భారత ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ మొన్న మాంట్రియల్‌కు బయలుదేరి వెడుతూ భారతబ్రిగ్రెసు కార్యవర్గం భావించింది. సహకార సంఘాలను తగు రీతుల ప్రోత్సహించాలని కూడా తలపోయబడింది.

గ్రామ ప్రజల్లో 30 శాతంగా ఉన్న వ్యవసాయ కార్మికుల అభివృద్ధికిజరుపవలసిన కృషిని గురించి, కటీర గ్రామ పరిశ్రమల ప్రాధాన్యాన్ని గూర్చి కూడా చర్చలు జరిగాయి.

కాంగ్రెసు ఎన్నికలు

మండల జిల్లా కాంగ్రెసు కమిటీలకు వచ్చే మార్చి 31 న ఎన్నికలు ప్రారంభమై జులై 15 కు ముగియాలని కూడా నేడు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది,

ప్రత్యేకాహ్వానితులుగా మైసూరు మాజీముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాల్ హాజరయ్యారు.

కాంగ్రెసు మహాసభలు

ఈమారు కాంగ్రెసు మహా సభలు 1959 జనవ 9, 10, 11 తేదీలలో నాగపూర్‌లో జరుగుతాయని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

జనవరి 8, 9 తేదీల్లో ఎ. ఐ. సి. సి. సమావేశమౌతుంది; వర్కింగ్ కమిటీ 6, 7 తేదీల్లో సమావేశం కాగలదు.

బ్రిటన్ అమెరికాలకు కుట్టుమిషన్ల ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 15

కుట్టుమిషన్ల సప్లయి చేయవలసిందిగా కోరుతూ, అమెరికా, బ్రిటన్, కెనడాలనుండి ఇండియాకు ఆర్డర్లువస్తున్నాయి

యుగోస్లావియాకు 47 500 కుట్టుమిషనులను సరఫరా చేయడం విషయమై కాంట్రాక్టు కుదుర్చుకోడం అయింది వీటిలో 34 0మిషన్లను యిదివరకే సరఫరా చేయడంజరిగింది.

అధికోత్పత్తి అవకాశాలపై గ్రామాల సర్వే

ఆహార సమస్యపై కాంగ్రెస్ కార్యవర్గం చర్చ

వచ్చే మహాసభలు నాగపూర్‌లో

న్యూఢిల్లీ, సెప్టెం 15

ప్రధానినెహ్రూబసలో మొన్న 7 గంటలపాటు సమావేశమైన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ దేశ ఆహార సమస్యను ముఖ్యముగా యు.పి. బిహార్, బెంగాల్ రాష్ట్రాల పరిస్థితిని చర్చించింది.

ఆహారపు కొరత గల రాష్ట్రాలకు కేంద్రం వెనువెంటనే ధాన్యాన్నిసంపి పరిస్థితిని అదుకుంటున్నందుకు కాంగ్రెసు కార్యవర్గం అభినందనలు తెలిపింది. నేటి చర్చల్లో పలువురు ఆహార పరిస్థితితీవ్రతపడలుతున్నప్పటికీ ధరలు అధికంగా ఉంటున్నందుకు ఆందోళన వ్యక్తంచేశారు.

ప్రధాని నెహ్రూ, ఆహార మంత్రి శ్రీ షైన్‌లు చర్చల్లో పాల్గొంటూ ఆహార సమస్య జాతీయ సమస్య అనీ పార్టీస్థాయిలోఅలోచించరాదనీ కోరారని తెలుస్తున్నది ప్రస్తుత పరిస్థితిని తట్టుకోడానికి కేంద్రంవద్ద కావలసినంత నిలువ ఉందనీ వచ్చే పంటతో పరిస్థితి బాగుపడగలదనీ శ్రీ షైన్ చెప్పారు.

"విదేశీద్రవ్య మారకపరిస్థితిదృష్ట్యా రెండవ ప్రణాళికను గురించి, ముఖ్యాల నిర్మూలనద్వారా కాంగ్రెస్‌ను పటిష్టం చేయడాన్ని గూర్చి కూడా కార్యవర్గం చర్చలు జరిపి ముఖ్యతత్వాలు గర్తింపబడాలనీ క్రమశిక్షణను వ్యతిరేకించేవారెంత ఘనులైనా శిక్షింపబడవలసిందేననీ తేల్చినట్లుతెలుస్తున్నది.

ప్రస్తుతం ధాన్యాలధరలు అధికంగా ఉన్నందున ఇప్పుడు కాక అనువయిన సమయంలో ఫ్లోర్ ధరలుగుర్తించాలని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది

గ్రామాల ఉత్పత్తి సర్వే

ప్రతి గ్రామంలోను అధికాహారోత్పత్తి అవకాశాలు తేల్చే నిమిత్తము గ్రామాలన్నింటి సర్వే జరిపించాలని కూడా కాంగ్రెసు కార్యవర్గంసూచించింది. ప్రతి గ్రామానికీ టార్గెట్లు నిర్ణయించి వాటి సాధనకై జిల్లా మండల కాంగ్రెసు సంఘాలు రైతులకుసాయపడాలని కార్యవర్గం కోరింది. నవీన యంత్రోపయోగం, ఫర్టిలైజర్ల వాడకంప్రోత్సహించబడాలని అన్ని రాష్ట్రాల్లో జిల్లాల స్థాయిని ఆహార సలహా సంఘాలు సమర్థవంతంగా పని చేయాలనీ కోరబడింది

ఆహార మండలాలలో ఇప్పుడేమార్పులు తీసుకు రాకూడదని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

నగరంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

తర్గీ ఇవ్వాలని శ్రీ జె. వి. నరసింగరావు

హైదరాబాద్, సెప్టెంబర్ 15

పౌర సౌకర్యాల కలిగించడంలోను డబ్బు కేటాయింపులోను నగరంలోని వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ తర్గీ ఇవ్వవలెనని ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మునిసిపల్ కార్పొరేషన్‌కు సలహా ఇచ్చారు.

యాకుత్ పూరాలోని చావునీ నాదిర్ అలీజేగ్ వద్ద ఆజాద్ పార్కుకు వాచనాలయానికి ప్రారంభోత్సవ సందర్భంగా మాట్లాడుతూ నగరాభివృద్ధికి మునిసిపల్ అధికారులతో సహకరించాలని సలహా ఇచ్చారు. మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ ప్రారంభోత్సవం చేయగా ఈమంత్రి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ రెండు రు. 2120 వ్యయంతో నిర్మింపబడినవి. ఈ సభలో షహాబుద్దీన్ అహ్మద్ ఎం. ఎల్. ఎ. మునిసిపల్ స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు రామ్‌దేవ్ మాట్లాడారు.

పంజాబ్ గవర్నర్‌గా గాడ్గిల్ ప్రమాణస్వీకారం

చండీఘర్, సెప్టెం 15

నేటి ఉదయం ఇక్కడ రాజభవన్‌లో ఎన్. వి. గాడ్గిల్ పంజాబ్ గవర్నరుగా ప్రమాణ స్వీకారంచేశారు. రాజభవన్ కాంపౌండ్‌లో ప్రత్యేకంగా వేయబడిన పందిరి క్రింద పంజాబ్ ప్రధాన న్యాయమూర్తి ఎ. ఎన్. భండారి ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరిపించారు.

ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ మంత్రిమండలి సభ్యులు పంజాబ్ హైకోర్టు జడ్జీలు పంజాబ్ ఎగువ దిగువ సభల చైర్‌మన్ స్పీకర్‌లు లెజిస్లేటర్లు ప్రముఖ పౌరులు ఈ కార్యక్రమానికి హాజరయినారు.

నేటి ఉదయం శ్రీ గాడ్గిల్ ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చారు. రైల్వేస్టేషనులో వీరికి ఘనస్వాగతం ఇవ్వబడినది.

సోవియట్ రష్యాలో ఉన్నతవిద్య

భారతీయులకు ఇవ్వజూపుతున్న సౌకర్యాలగూర్చి పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ప్రస్తావన

హైదరాబాద్, సెప్టెంబర్ 15

సోవియట్ రష్యాలో సహకార విద్యలో అడ్వాన్సుశిక్షణను పొందడానికిఇండియానుండి వెయ్యిమందివిద్యార్థులను పంపవలసినదిగా సోవియట్ ప్రభుత్వం ఆహ్వానించినదని వీరిభోజన వసతిఖర్చుల అన్నింటిని సోవియట్ ప్రభుత్వం భరించ సిద్ధపడినదని కేంద్ర సహకారమంత్రి డాక్టర్ పంజాబ్‌రావుదేశ్‌ముఖ్ తెలియచేశారు.

ఒక్క సహకార రంగంలోనే కాక ఇతర రంగాలలోగూడ విద్యను పొందడానికి భారతీయులకు సోవియట్ ప్రభుత్వం సహాయపడుచున్నది అని వీరు తెలిపారు.

పొదిలి హైస్కూలు విద్యార్థుల సమ్మె

నెల్లూరు, సెప్టెంబర్ 15

ఐదు, ఆరు ఫారాల విద్యార్థులకు ట్యూషన్ ఫీజును హెచ్చించినందుకు నిరసనగా నెల్లూరు జిల్లా పొదిలిబోర్డు హైస్కూలు విద్యార్థులు సుమారు 400 మంది శనివారంనాడు తరగతులకు వెళ్లలేదు.

విద్యార్థులు నేడు తరగతులకుహాజరైనారు. (యు పి ఐ)

